

రెవెన్యూలో 'అధికార' పెత్తనం..!

◆ఐఎఎస్‌లను వదలని నేతలు
◆తహశీల్దారులకు తిప్పలు
◆అధికారపార్టీ నేతల కనుసైగల్లో అధికారులు

అధికారపార్టీ నేతల కనుసైగల్లో నేతలు చిక్కుకుంటున్నారు. మంచి పోస్టింగ్‌ల కోసం కొందరు.. నేతల మెప్పుకోసం మరికొందరు..అధికారం ఉన్నప్పుడే పదిరూపాయలు వెనుకేసుకోవాలని ఇంకొందరు అందరు కలిసి రెవెన్యూ వ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్నారు. ఇతర ఆదాయ వనరులు రాకపోవడంతో భూమిపై ఎక్కువ డబ్బులు తెచ్చుకోడానికి తహశీల్దారులు తహతహలాడుతున్నారు. జిల్లాలో ఎక్కడ పట్టాలిచ్చినా ఇంటిస్థలాల కోసం భూమి కొనుగోలు పథకం కింద ఐఎఎస్ అధికారులను స్థానిక అధికారపార్టీనేతలు ఇబ్బందులు పెట్టిన విషయం తెలిసిందే. అధికారపార్టీ నేతలు చెప్పింది చేయకపోతే బదిలీలు తప్పవని గ్రహించిన అధికారులు మండలాల్లో పనులు చేస్తున్నారు. ఫలితంగా తహశీల్దార్లు సస్పెండ్ అవుతున్నారు. ఇందులో అధికారపార్టీ నేతల ఒత్తిళ్లు తట్టుకోలేక ఇలాంటి పనులకు దిగజారుతున్నారు చివరికి అధికారులే ఇంటికి వెళుతున్నారు. ఇటీవల సివిల్ సప్లయ్ కుంభకోణం, జిల్లాలో బుచ్చి, పొదలకూరు, కలువాయి, వెంకటాచలం మండలాల్లో భూ కుంభకోణాలు ఇందులో భాగమే. అధికారులు తమ పని తాము నిజాయితీగా చేయకపోతే ఇబ్బందులు తప్పవని ఇటీవల జరిగిన పరిణామాలు తెలియజేస్తున్నాయి.



ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ప్రభుత్వంలో కీలకమైన విభాగం రెవెన్యూ. అభివృద్ధి, కాంట్రాక్టు పనులు జరగక పోవడంతో అధికారపార్టీ నేతలు భూములు పై పడ్డారు. గ్రావెల్, ఇసుక, ఇంటిస్థలాల కోసం భూమి కొనుగోలు వంటి వ్యవహారాల్లో జోక్యం చేసుకొని అందినవరకూ దిగమింగుతున్నారు. విషయం బయటకొస్తే సదరు అధికారులపై చర్యలు తప్పడం లేదు. ఇటీవల కలువాయి మండలంలో పరిహారాన్ని దిగమింగిన ముగ్గురు తహశీల్దార్లపైన కలెక్టర్ సస్పెన్షన్ వేటు వేసిన విషయం తెలిసిందే. కలువాయి మండలం, చౌటపల్లి రిజర్వాయర్ భూసేకరణలో అధికారులు చేతివాటం ప్రదర్శించారు. 30 ఎకరాల ప్రభుత్వ భూమిని 9మంది ప్రయివేటు వ్యక్తులకు చెందినవిగా రికార్డులు తయారుచేశారు. సుమారు రూ.1.50 కోట్లు అవినీతికి పాల్పడ్డారు. ముగ్గురు తహశీల్దారులు నాగరాజు, లావణ్య, అమీద్ సస్పెండ్‌కు గురయ్యారు. ఈ కేసులో అధికారపార్టీ నేతల ప్రోత్సాహంతో అధికారులు ఈ అవినీతికి పాల్పడినట్లు తెలుస్తోంది. స్థానికంగా ఏ చిన్న తప్పు జరిగినా స్థానిక నేతలకు తెలుస్తోంది. ఆ నేతలే దీనిని ప్రోత్సహిస్తే విషయం బయటకు రాదు. టిడిపి, వైసిపి అధికారంలోని రోజుల్లో ఈ కేసులు బయటకు వస్తున్నాయి. దొరికితే దొంగ దొరక్కపోతే దొర అన్నట్లు విషయం ఉంది. ఉమ్మడి జిల్లాలోనూ ఇలాంటి పరిస్థితులు కనిపించాయి. చిట్టమూరు, సైదాపురం మండలాల్లో పనిచేసిన తహశీల్దారులపైనా ఉన్నతాధికారులు చర్యలు తీసు కున్నారు. అధికారపార్టీ నేతలు చెప్పిన తప్పు చేస్తున్నామని తెలిసినా కొందరు తహశీల్దారులు నాయకులు చూసుకుంటారనే ధోరణితో వ్యవహరించి చర్యలకు గురయ్యారు. బుచ్చిరెడ్డిపాళెం తహశీల్దార్ ప్రమీల ఓ రైతు భూమిని మరొకరికి కట్టబెట్టారని విచారణలో తేలింది. ఇప్పటికే ఆమె మూడు సార్లు సస్పెండ్ అయినట్లు సమాచారం. ఉన్నతాధికారులు సస్పెండ్ చేసినా నేతలఅండపట్టుకొని సస్పెండ్ ఎత్తివేయించుకోవడం అనే ధోరణిలో వ్యవహరి స్తున్నారు. ఒక్కసారి సస్పెండ్ అయితే ప్రమోషన్ విషయంలోనూ, అన్నింటిలో ఇబ్బందులు పడుతారు. పొదలకూరు తహశీల్దారుగా పనిచేసిన స్వాతి అనేక అక్రమాలకు పాల్పడినట్లు తేలింది. అధికారపార్టీ నేతలు చెప్పిన పనులు చేసి అడ్డంగా ఇరుక్కుంది. ఎకరాల కొద్ది భూమి రికార్డులు మార్పు చేసినట్లు తేలింది. ప్రస్తుతం ఎసిబి విచారణ ఎదుర్కొంటుంది. తన అవినీతి బయటపడటంతో ఉన్నతాధికారులు బదిలీ చేశారు. అయినప్పటికీ తప్పు ఎప్పుడైనా తప్పే అన్నట్లు ప్రస్తుత పరిస్థితులు తెలియజేస్తున్నాయి. కేవలం తహశీల్దార్లే కాదు. ఐఎఎస్ అధికారులను సైతం కొందరు అధికారపార్టీ నేతలు వదలడం లేదు. కావలి మున్సిపాలిటీ పరిధిలో పేదలకు ఇంటి స్థలాలు పంపిణీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం భూములు కొనుగోలు చేసి, ఇంటి స్థలాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. ఇక్కడ ఎకరా రూ.15 లక్షలుంటే, స్థానిక వైసిపి నేతలు ఎకరానికి రూ.45 లక్షలు చెల్లించాలని ఒత్తిడి తెచ్చారు. ఈ విషయం రాజధాని వరకు వెళ్లి, చివరికి ఐఎఎస్ అధికారి ఇక్కడ నుంచి వెళ్లిపోవాల్సిన పరిస్థితి వచ్చింది. అటు తరువాత మరో ఐఎఎస్ వద్ద ఎకరా రూ.45 లక్షల చొప్పున ఫైలుపై సంతకం పెట్టించారు. ప్రస్తుతం ఈ విషయం పక్కన పెట్టేసి మరో పార్టీ అధికారంలోకి వస్తే విచారణ, చర్యలుంటాయని తెలుస్తోంది. అధికారులు నిజాయితీగా పనిచేయాలని ప్రయత్నాలు చేసినా అధికారపార్టీనేతల ఒత్తిళ్లతో తప్పుదోవ పడుతున్నారు. అధికారులు నిజాయితీగా పనిచేస్తే బదిలీలు అవుతుండటంతో కొందరు అధికారులు నేతలతో కుమ్మక్కు అవుతున్నారనే విమర్శలు న్నాయి. ఇటీవల సివిల్ సప్లయ్ డిఎం కార్యాలయంలో సుమారు రూ.100కోట్లు దోచు కున్నట్లు సంచలనం మరువక ముందే మరో భారీ కుంభకోణం బయటకొచ్చింది. ఆర్‌డిఓ స్థాయి అధికారులు జైలు శిక్ష అనుభవించాల్సి వచ్చింది. అధికారపార్టీ నేతలు ప్రస్తుత రెవెన్యూ శాఖపై పెత్తనం పెంచారనే విమర్శలున్నాయి. అధికారులు నిజాయతీగా వ్యవహారం చకపోతే పేదలకు అన్యాయం చేయడం తోపాటు, విచారణలో శిక్షలు అనుభవించాల్సి వస్తుంది. చర్యలు తీసుకోడానికి ఉన్నతాధికారులు వెనుకడుగు వేసేలా కొందరు నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. రెవెన్యూ అధికార పెత్తనం తగ్గకపోతే పరిస్థితులు మరింత దిగజారే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

స్మార్ట్ మీటర్ల ఏర్పాటుతో ప్రజలపై భారాలు మోపొద్దు

సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు :వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు, గృహ వినియోగదారులకు స్మార్ట్ మీటర్లు (ప్రీపెయిడ్) ఏర్పాటుతో ప్రభుత్వం ప్రజలపై పెనుభారాలు మోపడం దారుణమని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు విమర్శించారు. శనివారం నగరంలోని విద్యుత్ భవన్ ఎదుట సిపిఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ట్రూ ఆఫ్ ఛార్జీల విధానం రద్దు చేయాలన్నారు. రాష్ట్ర పభుత్వం ఇప్పటికే ప్రజలపై వివిధ పన్నుల రూపంలో పెనుభారాలు మోపుతుందన్నారు. మున్సిపాలిటీల్లో, పంచాయతీల్లో చెత్త పన్ను , ఆస్తి పన్ను , ట్రూఅప్ ఛార్జీలు వంటి రకరకాల పేరుతో ప్రజలపై భారాలు మోపుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా విద్యుత్ ఛార్జీలను ప్రతి నెల పెంచే విధంగా రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేయడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండా అమలు చేస్తుందని, అందులో భాగంగానే విద్యుత్తు ఛార్జీలను విపరీతంగా పెంచేందుకు సిద్ధమైందని విమర్శించారు. ప్రభుత్వం ప్రతి ఇంటికి స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తామని, ప్రభుత్వం సబ్సిడీ చెల్లిస్తుందని ప్రజలకు నమ్మబలుకు తుందన్నారు. వాస్తవం పరిశీలిస్తే స్మార్ట్ మీటర్లు తయారు చేసే పరిశ్రమ అదానిదే కావడం విశేషమన్నారు. వ్యవసాయ పంపు సెట్లకు ఇప్పటి వరకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ అందజేస్తుండేదన్నారు. అయితే వైసిపి ప్రభుత్వం ఆ పంపు సెట్లకు మీటర్లు ఏర్పాటు చేస్తామని ప్రకటించిందన్నారు. ఈ ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చింది కాదని, కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకుందని విమర్శించారు. రైతులకు ఉచిత కరెంట్ సరఫరా చేయాలని, నాణ్యమైన విద్యుత్తు రోజుకు 9 గంటల నుంచి 12 గంటల వరకు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పంపు సెట్లకు మీటర్లు , నివాస గృహాలకు స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని సిపిఎం వ్యతిరేకిస్తుందన్నారు. కార్యక్రమంలో సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య, ఒంగోలు సుధీర్, సిఐటియు రూరల్ కార్యదర్శి కిన్నెర కుమార్, ఎన్,మాలకొండయ్య, పలువురు సిపిఎం శాఖ అధ్యక్ష, కార్యదర్శులు, ఆటో యూనియన్ నాయకులు, సిపిఎం, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

ఎపి జెన్కో పరిరక్షణకు

ఎంతటి ఉద్యమానికైనా సిద్ధం..!

ఏడాదిగా కొనసాగుతోన్న ఆందోళనలు - జెన్కో వద్ద మానవహారం, బహిరంగ సభ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఎపి జెన్కో ప్రయివేటీకరణ కాకుండా రక్షించుకోడానికి ఎంతటి ఉద్యమానికైనా సిద్ధంగా ఉన్నామని ఎపి జెన్కో పరిరక్షణ కమిటీ స్పష్టం చేసింది. ఎపి జెన్కో ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా జరుగు తోన్న ఉద్యమం 365 రోజులకు చేరుకుంది. ఈ సందర్భంగా కార్మికులు పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహించారు. శనివారం తొలుత ఎపి జెన్కో గేటు వద్ద ఉద్యోగులు, కార్మికులు పెద్ద ఎత్తున మానవహారం నిర్వహించారు. ఎపి జెన్కో థర్మల్ ప్రాజెక్టును కాపాడుకుంటామని, ప్రయివేటీకరణ నిర్ణయం నిలుపుదల చేసి, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, నిర్వాసితులకు పరిహారం అందించాలని, స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని నినదించారు. ఎపి జెన్కో జేఏసీ, పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించారు.సిఐటియు జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన పోరాట సభలో పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఎం. .మోహన్ రావు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిచో జెన్కో నుంచి మహా పాదయాత్ర నిర్వహిస్తా మన్నారు. జెన్కో ముట్టడికి సైతం వెనకాడేది లేదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రయివేటీకరణ నిర్ణయాన్ని ఉప సంహరించుకుని ఎపి జెన్కోను ప్రభుత్వ రంగంలోనే కొన సాగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మూడవ యూనిట్‌ను జాతికి అంకితం చేసి మొత్తం మూడు యూనిట్లను కలిపి రూ.21వేల కోట్ల ప్రజల ఆస్తిని అదానీకి అంకితం చేసేం దుకు పూనుకోవడం సిగ్గుచేటని విమర్శించారు.

మాట్లాడుతున్న జెన్కో పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఎం మోహన్‌రావు

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ సంవత్సరం రోజులపాటు ఆందోళన చేయడం అభినం దనీయమ న్నారు. ప్రభుత్వం ప్రయివేటీకరణ నిర్ణ యాన్ని ఉపసంహరించుకునే వరకూ ఈ ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు.

టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎపి జెన్కోను సమర్థవంతంగా నిర్వహించలేకపోవడం ముఖ్యమంత్రి జగన్ చేతగానితనానికి నిదర్శనమన్నారు. జెన్కోను నష్టాల్లోకి నెట్టి ప్రయివేటీకరణకు పూనుకోవడం దుర్మార్గమైన చర్యని, ఉద్యమాలను అణిచి వేసేందుకు జీవో నెంబర్ ఒకటి తీసు కువచ్చారన్నారు. ప్రభుత్వం ప్రయివేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే వైసీపీ ప్రభుత్వం ఇంటికి పోవడం తథ్యమని పేర్కొన్నారు.

ఎపి జెన్కో ఇంజినీర్ల అసోసియేషన్ నాయకులు గుమ్మడి శ్రీనివాసులు , యూనియన్ నాయకులు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించి, ఇంజినీర్లు, రెగ్యులర్ ఉద్యోగస్తులు, కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సిపిఐ జిల్లా నాయకులు పి.శంకర్ కిషోర్, నందయ్య,

మాట్లాడుతున్న టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి

సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు సిఎస్ సాగర్, కె రాంబాబు, ఐఎఫ్‌టియు న్యూ నాయకులు కె.లక్ష్మీరెడ్డి, పి. యానాదయ్య, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్, సిపిఎం నాయకులు గడ్డం అంకయ్య, నక్కరాధయ్య, టిడిపి నాయకులు యు.సురేంద్రబాబు, హరికష్ణ, రసూల్, కాంతారావు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ , కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు సుమన్, పి. రామయ్య ప్రసంగించారు. కార్యక్రమంలో ఎపి జెన్కో జెఎసి నాయకులు సిహెచ్.ఆదిశేషయ్య,, ఎ.అనిల్, సుబ్బలక్ష్మి, నక్క మోహన్ రావు, భాస్కర్, నాగరాజు, సునీల్, ఎం రవీంద్ర, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి.నరసింహ, ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎస్.కె రషీద్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అల్లాడి గోపాల్, భవన నిర్మాణ సంఘం నాయకులు ఎస్‌కె. చాంద్ బాషా, పి. సూర్య నారాయణ,ఆర్ శ్రీనివాసులు పాల్గొన్నారు .

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

విజిబుల్ పోలీసింగ్‌తో తగ్గిన నేరాలు : ఎస్ఐ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : విజిబుల్ పోలీసింగ్, గస్తీలతో నేరాల సంఖ్య గణనీ యంగా తగ్గిందని తోటపల్లిగూడూరు ఎస్ఐ కె. ఇంద్రసేనా రెడ్డి తెలిపారు. శనివారం నేరాల నియంత్రణ, కేసుల దర్యాప్తు తీరు గురించి ఆయన వివరించారు. 2021లో మూడు హత్యలు జరగ్గా, 2022లో ఒక్క హత్యా సంఘటన కూడా చోటు చేసుకోలేదన్నారు. జరిగిన 18 చోరీలలో సుమారుగా రూ. 12 లక్షల విలువైన వస్తుసామాగ్రి పోయిందని, వాటిలో 14 చోరీలను ట్రేస్ చెయ్యడమే కాకుండా రూ. 8 లక్షలు రికవరీ చేసినట్లు ఇంద్రసేనా రెడ్డి తెలిపారు.

ఎస్ఐ కె ఇంద్రసేనారెడ్డి

ఐఎఫ్‌సి ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి -కందుకూరు : ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదల కోసం కందుకూరులో ఊరిబయట నిస్స హాయలులైన 40 మంది వృద్ధులు, వికలాంగులను గుర్తించి వారికి భోజనాల ప్యాకెట్లు శనివారం అందజేశారు. సామాజిక బాధ్యతగా పేదలకు సహాయం అందిస్తే సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని ఫౌండేషన్ సెక్రెటరీ షంషేర్ పేర్కొన్నారు. ప్రెసిడెంట్ సాజిద్, ట్రజరర్ హాఫీజ్, ఇన్‌ఛార్జి అయూబ్ ఖాన్ పఠాన్, షంషుద్దీన్ పాల్గొన్నారు.

జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు

ప్రజాశక్తి -కందుకూరు :జాతీయ రహదారి భద్రత వారోత్సవాలలో భాగంగా శనివారం కందుకూరు ఆర్‌టిసి గ్యారేజీలో బస్సు డ్రైవర్లు, సూపర్‌వైజర్లు, హెల్పర్లు, ఆటో డ్రైవర్లకు రోడ్ భద్రతపై అవ గాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మోటారు వాహనాల తనిఖీ అధికారి షేక్ మహమ్మద్ రఫీ మాట్లాడారు. ప్రతి ఒక్కరు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిం చాలన్నారు. ఆటోలకు సంబంధించి సరైన ధ్రువపత్రాలతో పాటు, డ్రైవింగ్ లైసెన్స్ విధిగా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లొద్దన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రోడ్డు ప్రమా దాలకు గురికాకుండా ఉండాలన్నారు ఆర్‌టిసి డిపో మేనేజర్ కె పెద్దన్న శెట్టి మాట్లాడుతూ నూటికి 80శాతం ప్రమాదాలు కేవలం మానవ తప్పిదాలవల్లే జరుగుతున్నాయన్నారు. వాహనం నడుపు సమయంలో బాధ్యతా యుతంగా ఉండాలన్నారు. డ్రైవర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రజా వైద్యశాల సివిల్ అసిస్టెంట్ సర్జన్ డా. యండి షాజాఉద్దీన్, కందుకూరు టౌన్ ఎస్ఐ పి . ఎల్ . ప్రసాద్ పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో పరిశీలన

ప్రజాశక్తి -ఉలవపాడు :హౌసింగ్ దినోత్సవం సందర్భంగా మండలంలోని వీరేపల్లి గ్రామంలో శనివారం నవరత్నాల కింద పేదలందరికీ ఇల్లు కఈ కార్యక్ర మంలో భాగంగా జగన న్న కాలనీలో మండల ప్రత్యేక అధికారి తహశీల్దార్ షేక్ మహ్మద్ హుసేన్ ,ఎంపిడిఒ ఎల్ చెంచమ్మ ,హుసింగ్ ఎఇ షేక్ గౌస్ భాష పాల్గొని ఇల్లు నిర్మాణలను పరి శీలించారు. కాలనీలో లబ్ధిదారులకు అవహగన కల్పించారు. సచివాలయంలో సిబ్బంది పాల్గొన్నారు.

23న మెగా జాబ్ మేళా

ప్రజాశక్తి-నెల్లూరు

నగరం లోని కష్ణ చైతన్య ఇనిస్టిట్యూట్ అఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అలస్టమ్ మేజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ వారు సంయుక్తంగా సోమవారం కాకుటూర్ లోని కష్ణ చైతన్య కాలేజీ లో మెగా జాబ్ డ్రైవ్ నిర్వహిం చనున్నారు ఈ మేరకు శనివారం కళాశాల డైరెక్టర్లు డాక్టర్ ఆర్.వి కష్ణ రెడ్డి, పి.చంద్ర శేఖర్ రెడ్డి గోడ పత్రిక ను అవిష్కరించారు . సోమవారం జరిగే మెగా జాబ్ డ్రైవ్‌లోసుమారు 16 ఐటి ఇండస్ట్రీ రిలేటెడ్ కంపెనీలు పాల్గొంటాయన్నారు వీటిలో దాదాపుగా 1000 మందికి పైగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పీజీ కళాశాల ప్రిన్సిపల్స్ డాక్టర్ యు.మల్లికార్జునయ్య, టి జ్యోతి, ప్లేసెమెంట్ ఆఫీసర్ డి.భానుచంద్ర రెడ్డి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

విద్యుత్ ఛార్జీల ప్రతిపాదనలపై

ముగిసిన ప్రజాభిప్రాయ సేకరణ

ప్రజాశక్తి-నెల్లూరు

ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ 2023-24 వ ఆర్థిక సంవత్సరానికి గాను సమర్పించిన ఆర్థిక ఆవశ్యకత, విద్యుత్ ఛార్జీల ప్రతిపాదనలపై బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం శనివారం ముగిసింది. ఈనెల 19వ తేదీ నుంచి ఈ కార్యక్రమం విద్యుత్ భవన్‌లో అధికారులు నిర్వహించారు. ముగింపు కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ శేషాద్రి. బాలచంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఆన్ లైన్ విధానం జిల్లాలోని అన్ని ఆపరేషన్ డివిజన్ కార్యాలయాలలో నిర్వహించామని తెలిపారు. ఆత్మకూరు డివిజన్ కార్యాలయం నుంచి ఎల్.కష్ణప్రసాద్ , జి.లక్ష్మీపతి వర్చువల్ విభాగంలో ఆత్మకూరు డివిజన్ నుంచి హాజరు కాగా కావలి డివిజన్ నుంచి పి.పెంచలయ్య, నగరం నుంచి ఎమ్. వెంకటేశ్వర్లు ఎల్. విజయ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. కష్ణప్రసాద్ మాట్లాడుతూ ఎస్.సి., ఎస్.టి.వారికి ఇచ్చు సబ్సిడీ కొనసాగించాలని, దామోదరం సంజీవయ్య థర్మల్ ప్లాంట్ ను ప్రైవేట్ పరం చేయకూడదని బొగ్గు సమద్ధిగా వున్నపుడు ప్రైవేట్ పరం చేయడం మంచిది కాదని కమిషన్ దష్టికి తీసుకువచ్చారు. సబ్ స్టేషన్ లో ఏవైనా సమస్యలు వస్తే వెంటనే చేయాలని తెలిపారు. లక్ష్మీపతి మాట్లాడుతూ గహ వినియోగదారులకు టారిఫ్ రేట్స్ తగ్గించాలని కమిషన్ దష్టి కి తీసుకుని వచ్చారు. 30 యూనిట్స్ వరకు కాకుండా 50 యూనిట్స్ కు ఒకే స్లేబ్‌లో బిల్లింగ్ చేయాలన్నారు. పి.పెంచలయ్య మాట్లాడుతూ ట్రూ ఆప్ చార్జీ లను రద్దు చేయాలన్నారు. సెకి ద్వార కొంటున్న విద్యుత్ ను నిలిపివేయాలని, కష్ణపట్నం థర్మల్ స్టేషన్ ను ప్రైవేట్ పరం చేసే ఆలోచన విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ట్రూ ఆప్ ఛార్జీలను రద్దు చేయాలన్నారు. వ్యవసాయనికి ఉచిత విద్యుత్ 12 గంటలు ఇవ్వాలని ,వ్యవసాయ పంపు సెట్ లకు మీటర్ లను బిగించవద్దని విద్యుత్ పంపిణీ సంస్థల లోటు ప్రభుత్వమే భరించాలని తెలిపారు. ఎల్.విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఆక్వా ను ఆక్వా జోన్ నాన్ ఆక్వా జోన్ గా ప్రభుత్వం విభజన చేసిందని, ఏ రైతు కు ఎన్ని హెక్టార్స్ ఉన్నవో మాపింగ్ చేసి సబ్సిడీ అందజేస్తుందన్నారు. అయితే ఈ మాపింగ్ చేయడంలో చాల తప్పులు జరిగాయని, వాటిని సరిచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ సబ్సిడీ అర్హులందరికీ అందించాలని తెలిపారు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ సోమశేఖర్ రెడ్డి,జయకష్ణా రెడ్డి , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ శ్రీధర్, అశోక్ అసిస్టెంట్ ఇంజనీర్స్ శతి, ప్రసన్న , టెలికాం సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాదాల వెంకటేశ్వర్లు

ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి..

టిడిపి నిరసన

ప్రజాశక్తి -కందుకూరు

కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు పట్టణంలోని 32వ వార్డు సాయి నగర్‌లో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ శాసనసభ్యులు దివి శివరాం, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ఇతర నాయకులు ప్రతి ఇంటికి తిరుగుతూ సమస్యలు తెలుసుకున్నారు. దివి శివరాం మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన, పతాక స్థాయికి చేరిందని, కోర్టులు ప్రతిరోజు మొట్టికాయలు వేస్తున్నా జగన్ రెడ్డి వైఖరిలో మార్పు రావడం లేదన్నారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడమే గాక, ప్రతిపక్షాలపై దాడులు చేయించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. ఇంత దుర్మార్గపు ముఖ్యమంత్రిని ఎప్పుడూ చూడలేదన్నారు. అనంతరం వార్డులో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రభుత్వ వైఫల్యాలను స్థానికులకు వివరించారు. వార్డు అధ్యక్షుడు ముప్పవరపు వేణు, వార్డు నాయకులు గుండా వెంకట్రావు, గొల్లప్రోలు కొండలు, వీరా రాంబాబు, కిరణ్, బత్తిన చైతన్య, అత్తింటి శివ, సాయి, కోటేశ్వరరావు, కొమరా రమణయ్య, మాదాల మాల్యాద్రి, చుంచు వేణు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు దివి సౌభాగ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు నాదెండ్ల వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

ప్రజల సమస్యలు పరిష్కరించాలి : మానుగుంట

సచివాలయ సిబ్బంది పనితీరుపై అసంతృప్తి

ప్రజాశక్తి-వలేటివారిపాలెం :సచివాలయ ఉద్యోగులు తమకు కేటాయించిన సీట్లలో కూర్చొని విధులు నిర్వహిస్తామంటే చేస్తామంటే కుదరదని, క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలు ఉంటే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పోకూరు గ్రామంలో రెండోరోజు శనివారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం జరిగింది. గడప గడపకు తిరిగిన అనం తరం, సచివాలయ ఉద్యోగులతో సచివాల యంలో సమావేశమయ్యారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగుల పనితీరు బాగాలేదన్నారు. ఇకపై ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకునేందుకు వెనుకాడేది లేదన్నారు.ఉద్యోగులు, వాలంటీర్ల మధ్య సమన్వయలోపం ఉందన్నారు. ప్రభుత్వం ప్రజలకు అందించే పథకాల లబ్ధి క్షేత్రస్థాయిలో అర్హత కలిగిన ప్రజలందరికీ అందించేందుకు ఉద్యోగ వ్యవస్థ ఉందన్నారు. డిజిటల్, వెల్ఫేర్ అసిస్టెంట్ల పనితీరు బాగాలేదని, పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. విఆర్ఓ పనితీరు మార్చుకోవాలన్నారు. వెలుగు సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పొదుపు గ్రూపులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. విద్యుత్ స్తంభాలు వేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎఇ మధుబాబుకు సూచించారు. అనంతరం కుమ్మరిపాలెంలో పర్యటించారు. అక్కడ పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడి నాడు-నేడు పనుల పురోగతిపై ఉపాధ్యాయులను అడిగి తెలుసు కున్నారు. సర్పంచ్ పత్రె కనకరత్నం, ఉపసర్పంచ్ ఉన్నం శరత్, ఎంపిటిసి నూకతోటి విజయలక్ష్మి, ఎంపిపి పొనుగోటి మౌనిక, జడ్పీటిసి ఇంటూరి భారతి, వైసిపి నాయకులు ఇంటూరి హరిబాబు, పత్రె జగదీష్, వడ్లమూడి వెంకట సుబ్బారావు, అప్పనబోయిన రామయ్య, గురిజాల యేహెూను, డాక్టర్ ఈమని మురళి, ఈమని రవికుమార్, వడ్లమూడి రంగారావు, నూకతోటి వీర నారాయణ, కొల్లూరి గోవిందయ్య, బచ్చు మాల్యాద్రి, లింగాబత్తిన మాల్యాద్రి, చౌదరి,ఎంపిటిసి చింతల పూడి రవీంద్ర, ఎంపిడిఒ షేక్ రఫీక్ అహ్మద్ ఉన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి

26 నుంచి ఫ్లెక్సీల నిషేధం : కమిషనర్

ప్రజాశక్తి-నెల్లూరు :పర్యావరణ రక్షణ చట్టం అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నగర పాలక సంస్థ పరిధిలో ప్లాస్టిక్ ఫ్లెక్సీల తయారీ, వినియోగాలను ఈనెల 26 వ తేదీ నుంచి పూర్తి స్థాయిలో నిషేధిస్తున్నట్లు కమిషనర్ హరిత వెల్లడించారు. కార్పొరేషన్ కార్యాలయం సమావేశ మందిరంలో పట్టణ ప్రణాళికా విభాగం, సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, నగర వ్యాప్తంగా ఉన్న ఫ్లెక్సీ, సైన్ బోర్డ్ తయారీదారులతో సమావేశాన్ని శనివారం నిర్వహించి ప్రభుత్వ మార్గదర్శకాలను వారికి సూచించారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలమేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది జనవరి 26 వ తేదీ నుంచి ప్లాస్టిక్ ఫ్లెక్సీలను నిషేదించారని తెలిపారు. రాష్ట్రంలో ఏ వ్యక్తీ ప్లాస్టిక్ ఫ్లెక్సీ మెటీరియల్ తయారీ చేయుట, దిగుమతి, బ్యానర్ ల ముద్రణ, వినియోగం, రవాణా, ప్రదర్శన వంటి అన్ని అంశాలపై పూర్తి నిషేధం అమలులోకి వస్తుందన్నారు. పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్ తరాల మనుగడకై చేస్తున్న అత్యున్నత కార్యక్రమాన్ని ప్రజలంతా బాధ్యతగా భావించి సహకరించాలని కోరారు. ట్రైనీ కలెక్టర్ విద్యాధరి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ రాజశేఖర్, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ పాల్గొన్నారు.

'ప్రకాశం' విద్యార్థినికి బహుమతి

ప్రజాశక్తి -కందుకూరు :రాష్ట్రవ్యాప్తంగా శాసనసభా నియోజక వర్గాల స్థాయిలో రెవెన్యూ విభాగం నిర్వహించిన ఓటు హక్కు వినియోగంపై వ్యాసరచన, వృక్తత్వ పోటీలలో ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థిని చుండూరి సంయుక్త తృతీయ స్థానం దక్కించుకుంది. శనివారం స్థానిక బాలికల హైస్కూల్లో జరిగిన పోటీలలో ప్రకాశం విద్యార్థిని మూడో బహుమతికి ఎంపికయింది. విద్యా, క్రీడలు, సాంస్కృతిక విభాగాలలో ప్రకాశం విద్యార్థులు సాధిస్తున్న విజయాలకు జనరల్ నాలెడ్జ్ విభాగంలో కూడా నియోజకవర్గ స్థాయిలో బహుమతి గెలుచుకోవడం హర్షనీయమని కరస్పాండెంట్ కంచర్ల రామ య్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాలు పొందిన ముగ్గురిని ఈనెల 23న జిల్లా రెవెన్యూ విభాగంలో జిల్లా స్థాయి పోటీలకు ఆహ్వా నించారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి ఎంపికైన వారి నుంచి ముగ్గురిని ఎంపిక చేసి జిల్లా స్థాయి బహుమతులను కలెక్టర్ ద్వారా అందజేస్తారని స్థానిక రెవెన్యూ అధికారులు వెల్లడించారు.

సంయుక్త

కవర్ల కంపెనీలో పరిశీలన

ప్రజాశక్తి -కందుకూరు : కొణిజేడులో ఉన్నటవంటి భూమిలో కలిసి పోయే కవర్లు(బైయోడేగ్రెడబుల్) తయారు చేసే కంపెనీ కర్మాగారాన్ని మున్సిపల్ కమీషనర్ ఎస్ మనోహర్ శానిటేషన్ సిబ్బందితో కలిసి శనివారం అక్కడికి వెళ్లి కవర్ల తయారీ విధానాన్ని పరిశీలించారు.

జగనన్న కాలనీ పనులు వేగవంతం

ప్రజాశక్తి-నెల్లూరు :నవరత్నాలు పథకంలో భాగంగా పేదలందరికీ శాశ్వత గృహ వసతి కల్పించే దిశగా రూపొందిస్తున్న జగనన్న కాలనీల్లో నిర్మాణ పనులను వేగవంతం చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ హరిత ఆదేశించారు. శనివారం హౌసింగ్ డే సందర్భాన్ని పురస్కరించుకుని స్థానిక వెంకటేశ్వరపురంలోని జగనన్న కాలనీ లే అవుట్ ను కమిషనర్ సందర్శించారు.

వలంటీర్లకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి -ఉలవపాడు : మండలంలో నాలుగు వాలంటీర్ల పోస్టుల ఖాళీలకు శనివారం ఇంట ర్వ్యూలు నిర్వహి చారు. రామా యపట్నం , కరేడు 2 భీమవరం 1 పెదపట్ట పాలెం గ్రామాల్లో ఖాళీల కోసం దరఖాస్తులు చేసు కున్న దరఖా స్తుదారులకు మండలం పరిషత్ అభివద్ధి అధికారి ఎల్ చెంచమ్మ ఇంటర్వ్యూలు నిర్వహించారు.

ఖాతాదారులకు ప్రింటింగ్ సౌలభ్యం కల్పించాలి

ప్రజాశక్తి-అనంతసాగరం : మండల కేంద్రంలోని కెనరా బ్యాంక్ ఖాతాదారులకు ప్రింటింగ్ సౌలభ్యం కల్పించాలని కోరుతూ సిపిఎం నాయకులు శనివారం బ్యాంక్ మేనేజర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అన్వర్‌బాషా మాట్లాడుతూ కెనరా బ్యాంక్ పుస్తకంలో ప్రింటింగ్ వేసే అవకాశం లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. స్పందించిన బ్యాంక్ మేనేజర్ ఖాతాదారులు తమ ఖాతా పుస్తకాలలో ప్రింటింగ్ సౌలభ్యం కల్పిస్తామని తెలిపారు. సిపిఎంనాయకులు రాటకొండ పెంచలనాయుడు, వెంకటేష్ పాల్గొన్నారు.

పి సి అల్లూరురాజు నియామకం

ప్రజాశక్తి-సీతారామపురం : బిసి (భట్రాజు) కార్పొరేషన్ డైరెక్టర్‌గా సీతారామపురం బిట్-1 ఎంపిటిసి పిసి అల్లూరురాజును మరోసారి నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తనకు మరోసారి రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్‌గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. బిసిలకు చెందిన ప్రతి సమస్యను జిల్లా, రాష్ట్ర పెద్దలకు తెలుపుతూ వాటి పరిష్కారం వైపు వెళ్తానన్నారు.

వలంటీర్ పోస్టులకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని సచివాలయాలకు సంబంధించి వలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు శనివారం ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ విజయభాస్కర్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. సెలెక్ట్ అయిన వాలంటీర్ల లిస్టును సోమవారం ఆయా సచివాలయాలకు పంపుతామని తెలిపారు.

ఆటల్లోనూ బాలికలు సత్తా చాటాలి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : ఆడపిల్లలు కేవలం చదువులకే పరిమితం కాకుండా ఆటల్లో కూడా తమ సత్తా చాటాలని కోవూరు నియోజకవర్గ వైసిపి సోషల్ మీడియా కోఆర్డినేటర్ కైలాసం శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. శనివారం కొత్తూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన కబడ్డీ కోర్టును పూజా కార్యక్రమాలతో ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కోచ్‌లు డి.బాబు, ఎన్.రాజా, కె.ప్రసాద్, పెంచలయ్య, ధనుష్, లిఖిత్, నిరంజన్, క్రీడాకారులు పాల్గొన్నారు.

పలుచోట్ల 'పొలంబడి'

ప్రజాశక్తి-అల్లూరు : ఎరువులు, పురుగు మందులు పంటకు అధిక మోతాదులో వాడరాదని మండల వ్యవసాయ అధికారి వేణుగోపాలరావు తెలియజేశారు. శనివారం శ్రీనివాసులు నాయుడు పొలం వద్ద పొలంబడి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పలువురు విఎఒలు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-దగదర్తి** : మండల పరిధిలో చెన్నూరు పంచాయతీలో శనివారం పొలంబడి కార్యక్రమాన్ని అగ్రికల్చర్ ఎఒ అబ్దుల్ రహీం నిర్వహించారు. పరిసరాలు పరిరక్షణ పర్యావరణం సమతుల్యత వాటి గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో విఎఎ, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : వరి పంటలో వచ్చుకాండం పురుగు ఉనికి దాని నివారణ చర్యలపై వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు శనివారం పొలంబడి నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు కనిష్క, రైతులు పాల్గొన్నారు.

మహిళలకు కుట్టు శిక్షణ

ప్రజాశక్తి-బిట్రగుంట : మహిళలకు కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని శనివారం ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటు సారాతో వృత్తితో జీవన గడుపుతున్న కప్పరాళ్ల తిప్ప గ్రామ వాసులలో మార్పు తెచ్చేందుకు మహిళలకు కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎక్సైజ్ డిఎస్‌పి కృష్ణకుమార్, ఎఎంసి చైర్మన్ ప్రసాద్, ఎంపిపి సుజాత, తహశీల్దార్ లక్ష్మీనారాయణ, సర్పంచి అనిత, జెడ్‌పిటిసి కీర్తన పాల్గొన్నారు.

స్తంభాన్ని ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కొడవలూరు : స్తంభాన్ని ఢీకొని మోటార్ సైక్లిస్ట్ మృతి చెందిన సంఘటన కొడవలూరు మూలకట్ల సంఘం వద్ద శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని గుండాలమ్మపాలెం గాంధీ గిరిజన సంఘంకు చెందిన తలపల శీనయ్య(48) మోటార్ సైకిల్‌పై శుక్రవారం రాత్రి విడవలూరులో సెకండ్ షో సినిమాకు వెళ్లి వస్తున్న సమయంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. మృతుని భార్య తలపల వనజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ జి.సుబ్బారావు తెలిపారు.

ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-విడవలూరు : అతివేగంగా వస్తున్న ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందినట్లు ఘటన శనివారం ముదివర్తిలో చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు.. ముదివర్తి ఇసుక రీచ్ నుంచి వావిళ్లలో ఇసుక అన్‌లోడ్ చేసి అతివేగంగా కోళ్ల ఫారం ఉండే ఏరియాలో ట్రాక్టర్ బోల్తాపట్టంతో సోడం నాగరాజు (38) అక్కడక్కడ మృతి చెందినట్లు తెలిపారు. వీరు కూలీ పనులు చేసుకుంటూ చెలికల గ్రామంలో నివాసం ఉంటారని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై భాస్కర్ ఆనంద్ బాబు అన్నారు.

బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణలో సిపిఎం

ప్రజాశక్తి-కావలి

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న పి.పెంచలయ్య

కావలి డిప్యూటీ ఈఈ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలో శనివారం రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఎ.పి.ఇ.ఆర్.సి) జరిపిన ఆన్‌లైన్ విద్యుత్ బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణలో సిపిఎం పట్టణ కార్యదర్శి పెంచలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెల విద్యుత్ ఛార్జీలు పెంచే ఆలోచన, అన్ని కేటగిరి కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు విధించి తద్వారా ప్రజలపై రైతులపై విద్యుత్ భారాలు మోపాలని ప్రభుత్వం చూస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అన్ని నిర్ణయాలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం వాటిని అమలు చేసేందుకు ప్రయత్నిస్తుందని తెలిపారు. ఇక విద్యుత్ నియంత్రణ మండలి ఎందుకని సెకి ద్వారా అదానీ కంపెనీతో చేసుకున్న 7వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలన్నారు. డిస్కమ్‌లు ప్రతిపాదించిన లోటు రూ.12,927 కోట్లను ట్రూ అప్ ఛార్జీల పేరుతో రైతులు, ప్రజలపై, భారాలు మోపకుండా ప్రభుత్వమే చెల్లించాలని కోరారు. గత కొన్ని సంవత్సరాలుగా టారిఫ్, పెంపు, శ్లాబుల మార్పిడి ఫిక్స్‌డ్ ఛార్జీలు, ఇతర తదితర రూపాలలో వినియోగదారులపై ప్రభుత్వం భారాలు మోపిందన్నారు. ముఖ్యంగా ఎస్‌సి ఎస్‌టిలకు 200 యూనిట్ల వరకు ఇస్తున్న ఉచిత విద్యుత్‌కు కోతలు పెట్టడానికి ప్రాంతాలతో నిమిత్తం లేకుండా అర్హత ఉన్న వారందరికీ ఉచిత విద్యుత్ కొనసాగించాలన్నారు. ఎపి జెన్కో, కృష్ణపట్నం విద్యుత్ ప్లాంటును రాష్ట్ర ప్రభుత్వం ప్రయివేటీకరించేందుకు పూనుకొంది దీనివల్ల ప్రజలపై విద్యుత్ భారాలు పడే అవకాశం ఉన్నందున ఎపి జెన్కో ప్రయివేటుకరించే ఆలోచనను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై ట్రూ అప్ ఛార్జీలు, విద్యుత్ ఛార్జీలను పెంచకుండా చూడాలని డిమాండ్ చేశారు. డివిజనల్ ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ విజయకుమార్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజా వైద్యులు డాక్టర్ రామ్ జయంతి

ప్రజాశక్తి-కావలి : ప్రజా వైద్యులు డాక్టర్ రామ్ జయంతి సందర్భంగా శనివారం డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో జొన్నాయిగుంట, గాయిత్రినగర్, ఇస్లాంపేట సంయుక్త అంగనవాడీ కేంద్రంలో ఆయన జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ మనోహరరెడ్డి మాట్లాడుతూ విశ్వోదయ కళాశాలల వ్యవస్థాపకుడు డి.ఆర్.కు స్ఫూర్తి అని, వైద్యుని వద్దకు రోగి కాక, రోగి దగ్గరకే వైద్యుడు వెళ్లాలని ఎందరో బేర్‌ఫూట్ డాక్టర్లను తయారు చేశారన్నారు. డైరెక్టర్ తాతిరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ రామ్ ప్రజావైద్యుడని, జనం మనిషి అని, ఆయన ఒక అసాధారణ వ్యక్తి అని, వేల మంది పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించిన మానవతా సంపన్నుడని నివాళులర్పించారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి, మహిళా సంక్షేమ కార్యదర్శులు శైలజ, పవనకుమారి, కల్పన, అంగన్‌వాడీ టీచర్లు శ్యామల, అరుణ, మంజుల పాల్గొన్నారు.

మస్టర్లపై సమగ్ర దర్యాప్తు జరపాలి

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని సంజీవనగరం గ్రామంలో గత రెండు, మూడు నెలల నుండి ఉపాధి హామీ పనులు పెట్టకుండానే దాదాపు 30 మంది పేర్లపై మస్టర్లు ఆన్‌లైన్ చేయించి డిసెంబర్‌లో కూలి డబ్బులు తీసుకున్నట్లు సిపిఎం ఆరోపించింది. ఈ అవకతకలపై సమగ్రమైన దర్యాప్తు జరపాలని శనివారం ఎంపిడిఒ, ఉపాధి హామీ పథకం ఎపిఒను సిపిఎం మండల కార్యదర్శి అన్వర్‌బాషా కలిసి వినతపత్రం అందించారు. కార్యక్రమంలో రాటకొండ పెంచలనాయుడు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్‌ను ఐకాన్‌లా ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణానికే అందం తెచ్చేలా మున్సిపల్ బస్టాండును నిర్మాణం చేపట్టాలని మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్ రెడ్డి అన్నారు. శనివారం ఆత్మకూరు పట్టణంలో ఆయన పర్యటించి నిర్మాణం చేయతలపెట్టిన మున్సిపల్ బస్టాండు చేరుకొని పలువురు పార్టీ నాయకులతో కలిసి బస్టాండ్ నిర్మాణం పనులను పరిశీలించారు. సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీమంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి పేరుతో సుమారు రూ.3 కోట్ల సొంత నిధులతో నిర్మిస్తున్న ఈ బస్టాండ్ ప్రయాణికులకు ఎంతో సౌకర్యంగా ఉండేలా రూపొందించాలని ఇప్పటికే ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. వసతుల విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఆత్మకూరు అభివృద్ధి పథంలో నిలిపేలా ఎఎడిఎఫ్ (ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం) ద్వారా ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు. మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్ బాబు, వైసిపి పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ శ్రావణ్ కుమార్, షేక్ సర్దార్, జెడిపి కోఆప్షన్ సభ్యుడు గాజుల తాజుద్దీన్, సిండికేట్ ఫార్మర్ సొసైటీ చైర్మన్ నాగులపాటి ప్రతాపరెడ్డి, ఎవిసిసిల్ జిల్లా అధ్యక్షుడు కొండా వెంకటేశ్వర్లు, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, ఐ వి రమణారెడ్డి, కలాం, బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి పాల్గొన్నారు.

భవిష్యత్తులో ప్రయాణికులకు ఇబ్బంది

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలో నూతనంగా నిర్మాణం చేపట్టనున్న మున్సిపల్ బస్టాండ్ ప్రయాణికులకు వేచి ఉండేందుకు సరైన సదుపాయాలు లేవని వారి స్థానంలో మున్సిపాలిటీకి ఆదాయం పెంచుకునేందుకు రూములు నిర్మించడంతో తప్ప ప్రయాణికులకు అనుకూలంగా లేదని జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి మూలి వెంగయ్య, జిల్లా కౌలురైతు సంఘం ఉపాధ్యక్షులు గంట లక్ష్మీపతి పేర్కొన్నారు. శనివారం నిర్మాణం చేపట్టనున్న మున్సిపల్ బస్టాండ్‌ను వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయాణికుల వసతి గృహం చిన్నదిగా ఉందని, అత్యధిక భాగం రూములు నిర్మించి ఉన్నారని వారు అభిప్రాయపడ్డారు. ప్రయాణికులు వేచి ఉండేందుకు సరైన సదుపాయాలు లేవని వాటి స్థానంలో పురపాలక సంఘ ఆదాయాన్ని పెంచుకునేందుకు రూములు నిర్మించారని ఇలా నిర్మించడం వల్ల భవిష్యత్తులో ప్రయాణికుల అవసరానికి తగిన విధంగా బస్ షెల్టర్ ఉండదన్నారు. ఈ నిర్మాణాన్ని మరొకమారు పరిశీలించి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ప్రజల తోటి చర్చించాలని వారు అధికారులకు సూచించారు.

ప్రభుత్వ వైద్యశాలలో డెంగీకి చికిత్స

ప్రజాశక్తి-అల్లూరు : మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో డెంగీ జ్వరానికి సంబంధి అరుదైన చికిత్సను చేసినట్లు శనివారం హాస్పిటల్ సూపరిండెంట్ డిప్యూటీ సివిల్ సర్జన్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందుపూరు గ్రామానికి చెందిన నాటక రాణిలక్ష్మి(35) అనే మహిళ 16వ తేదీ డెంగీ ఫీవర్‌తో వైద్యశాలకు రాగా ఆమెను అడ్మిషన్ చేసుకున్నట్లు వివరించారు. వైద్య పరీక్షలు నిమిత్తం రక్త కణాలు 30 వేలకు పడిపోయి విపరీతంగా కళ్లు ఎర్రబారి పోయాయని తెలియజేశారు. హుటాహుటిన ఆమెకు వైద్య సేవలు అందించి లక్షా 85 వేలకు రక్త కణాలు చేరుకున్నాయని హర్షం వ్యక్తం చేశారు. అపోహలు తొలగించుకొని ప్రభుత్వ వైద్యశాలలో ప్రతి ఒక్కరు విస్తృతంగా వైద్య సేవలు పొందాలని ఆకాంక్షించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా 24 గంటలు అల్లూరు ప్రభుత్వ వైద్యశాలలో అత్యవసర సేవలు అందిస్తున్నామన్నారు. సిబ్బంది ఎవరైనా వైద్యంపై అలసత్వం వహిస్తే వెంటనే తనకు ఫిర్యాదు చేయాలని కోరారు. సేవలందించేందుకే తామున్నామని వెల్లడించారు.

సబ్ జైల్‌ను సందర్శించిన జడ్జి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో సీనియర్ సివిల్ జడ్జి బి.రాజేష్ ఆధ్వర్యంలో శనివారం ఆత్మకూరు పట్టణంలోని సబ్ జైల్‌ను ఆయన సందర్శించారు. ఖైదీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉచిత న్యాయ సలహాలు గురించి ఖైదీలకు వివరించారు. కార్యక్రమంలో సబ్ జైల్ సూపరింటెండెంట్ ఎం విజయ్ కుమార్ ఉన్నారు.

ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి

ప్రజాశక్తి-అల్లూరు

జగనన్న ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రత్యేక అధికారి మృదుల పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశమై పలు అంశాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు గృహ నిర్మాణాల వద్దకు వెళ్లి లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. అనంతరం అల్లూరు నగర పంచాయతీ కమిషనర్ ఫణికుమార్ మాట్లాడుతూ కలెక్టర్ ఉత్తర్వుల మేరకు ఉగాది నాటికి ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమాన్ని మనందరి సంయుక్త కృషితో పూర్తిచేయాలని పిలుపునిచ్చారు. ఎంపిడిఒ శ్రీదేవి మాట్లాడుతూ నిర్మాణాలకు సంబంధించి ఎప్పటికప్పుడు నివేదికను అందించాలని తెలియజేశారు. కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ అబ్దుల్ జమీల్, తదితరులున్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : జగనన్న ఇళ్ల నిర్మాణాలను మండలంలో వేగవంతంగా పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ మండల ప్రత్యేక అధికారి వెంకట్రావు పేర్కొన్నారు. మండలంలో నిర్మిస్తున్న గృహ నిర్మాణాలపై అధికారులతో సమీక్ష సమావేశాన్ని శనివారం ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపిడిఒ గోవిందరాజు, ఎఇ వెంకటయ్య పాల్గొన్నారు.

మతతత్వ రాజకీయాన్ని ఎండగట్టాలి

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్ : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని అంతమొందించాలంటే కలిసొచ్చే అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని పోయి బిజెపి మతతత్వ రాజకీన్ని ఎండగట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంయ్య పేర్కొన్నారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమం హజరతయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దామా అంకయ్య మాట్లాడుతూ జగనన్న కాలనీలోని ఇళ్ల నిర్మాణాలకు కేటాయించిన రూ.1,80,000 ఇల్లు నిర్మించడం సాధ్యం కాదని, ఒక్కొక్క ఇంటికి రూ.5లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ కార్యదర్శి యామాల మధు, మర్రిపాడు రైతు సంఘం నాయకులు నారాయణ, మర్రిపాడు మండల కార్యదర్శి మాభాషా, రామసుబ్బారెడ్డి, విద్యార్థి నాయకులు నాయబ్ భాషా, మహేష్, కృష్ణ, పుల్లయ్య, నియోజకవర్గ సమితి సభ్యులు పాల్గొన్నారు.

మైనింగ్‌పై ప్రజాభిప్రాయ సేకరణ

ప్రజాశక్తి-సీతారామపురం : మండలంలోని సింగారెడ్డిపల్లి గ్రామ సమీపంలో ఎస్‌జిఎస్ మినరల్స్ ప్రయివేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో మైనింగ్ ఏర్పాటు చేస్తున్న సందర్భంగా శనివారం గ్రామంలో జిల్లా రెవెన్యూ అధికారిణి నారాయణమ్మ పర్యటించి ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా మైనింగ్‌కు సంబంధించిన నిబంధనలు పరిస్థితులపై మైనింగ్ యాజమాన్యం తెలిపింది. అనంతరం గ్రామస్తులు తమ అభిప్రాయాలను తెలియజేస్తూ 129/పి సర్వేనెంబర్‌లో ఓపేన్ కాస్ట్ పద్ధతిలో 12.857 హెక్టార్ల విస్తీర్ణంలో క్వార్ట్ 12.165 టిపిఎ మైనింగ్ ప్రాజెక్టును ఏర్పాటు చేస్తున్నందున సింగారెడ్డిపల్లి గ్రామంలో పంటలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని, పశువులకు మేత దొరకడం కష్టంగా మారుతుదని ప్రజలు అధికారులకు తెలియజేశారు. పర్యావరణ అనుమతులు, ప్రజాభిప్రాయ సేకరణను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అందరికీ న్యాయం జరిగేలా చూస్తామని డిఆర్‌ఒ తెలిపారు. అనంతరం కొందరు పర్యావరణ ప్రేమికులు ప్రజలకు, అధికారులకు పర్యావరణ పరిరక్షణ సందేశాలను తెలిపారు. కార్యక్రమంలో పర్యావరణ శాఖ ఇఇ, తహశీల్దార్ షాజీయా భేగం, ఇఒపిఆర్‌డి భార్గవి, ఆర్‌ఐ శ్రీనివాసులు, విఆర్‌ఒ శ్యామ్, ఎన్‌జిఒలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : క్రీడలతో మానసిక ఉల్లాసం ఉత్సాహంతో పాటు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండటానికి ఎంతో దోహదపడుతుందని ఎంపిపి కేతా వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు.

మాట్లాడుతున్న వేణుగోపాల్‌రెడ్డి

శనివారం పట్టణంలోని గవర్నమెంట్ హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభమయ్యాయి. క్రీడల జెండాను మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్ బాబు ఎగురవేశారు. అనంతరం క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి కేత వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి నెట్‌బాల్ టోర్నమెంట్ ఆత్మకూరులో తిరగడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో నెల్లూరు, కావలి డిప్యూటీ డిఇఒలు హరి ప్రసాద్, హరి ప్రసాద్, పీడీలు పాల్గొన్నారు.

మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్
కందుకూరు మునిసిపాలిటీ, కందుకూరు - 523105

ఆర్.ఓ.సి నెం. 1319/2022/E1, తేది: 20.01.2023

మొత్తం పనుల సంఖ్య	:	5 (జనరల్ ఫండ్)
మొత్తం పనుల అంచనా విలువ	:	24.91 లక్షలు
'ఈ'-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేసులో టెండరు డాక్యుమెంట్ లభ్యమగు ప్రారంభ తేది	:	20-01-2023 సాయంత్రం 06.00 గంటల నుండి
'ఈ'-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేసులో టెండరు డాక్యుమెంట్ లభ్యమగు చివరి తేది	:	04-02-2023 సాయంత్రం 04.30 గంటల వరకు
టెండర్లు సమర్పించుటకు చివరి తేది మరియు సమయం	:	04-02-2023 సాయంత్రం 05.00 గంటల వరకు

ఇతర వివరములకు సంప్రదించవలచిన చిరునామా
www.tender.apeprocurement.gov.in
మున్సిపల్ కమీషనర్, కందుకూరు మునిసిపాలిటీ
కందుకూరు - 523105 (ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా)
ఫోన్ నెం: **9849906607, 08598-222009.**

జెన్కో ప్రయివేటీకరణ పోరాటానికి ఏడాది

ప్రజాశక్తి-నెల్లూరు

నేలటూరు గ్రామ సమీపంలోని శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ విద్యుత్తు ఉత్పాదన పరిశ్రమ జిల్లాకే తలమానికం. అటువంటి పరిశ్రమ నష్టాల్లో కూరుకుపోతుందన్న కుంటి సాకుతో లీజు పేరుతో కార్పోరేట్‌శక్తులకు ధారాదత్తం చేసేందుకు రాష్ట్ర కేబినెట్ తీర్మానం చేసింది. ఈ తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ కార్మికులు, ఉద్యోగులు, ఇంజనీర్లు, ట్రేడ్ యూనియన్లు, ఆ ప్రాంత రైతులు జెన్కో కేంద్రం ఎదుట ఆందోళనలు శ్రీకారం చుట్టాయి. ఈ ఆందోళనలకు ఏడాది పూర్తియింది. ఇంత జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం తన మొండి వైఖరిని ఏ మాత్రం విడనాడకుండా తాను చేయాలనుకుంటున్న పనిని మాత్రం చాపకింద నీరులా చేసుకుంటూ పోతుంది. ప్రతి ఏడాది రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు రవాణా శాఖ ఆధ్వర్యంలో రహదారి భద్రతా వారోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఆ క్రమంలో ఈ ఏడాది రహదారి భద్రతా వారోత్సవాలను నిర్వహించుకొనే క్రమంలో ద్విచక్ర వాహన ర్యాలీ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించింది. ముత్తుకూరు రోడ్డు సెంటర్‌లో భారీ వాహనాలు ప్రయాణించడం వల్ల రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకొని పలువురు ప్రాణాలు కోల్పోవడం, వికలాంగులుగా మారిపోవడం వంటి ఘటనలు చోటు చేసుకున్నాయి. ఈ ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు భారీ వాహనాలు ప్రయాణించకుండా నియంత్రించాలంటూ స్థానిక సిపిఎం శాఖ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాయి. అంతే కాకుండా జాతీయ రహదారి విభాగం అధికారులను కలిసి ఈ ప్రాంతంలో ఫ్లై ఓవర్ (అండర్ పాస్ బ్రిడ్జి) నిర్మించాలని ఈ సమస్య తీవ్రతను కేంద్ర ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరుతూ అధికారులకు స్థానిక ప్రజలు వినతి పత్రాలను అందజేశారు. ఈ సమస్యకు పరిష్కరించేందుకు ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టర్‌కు సైతం స్థానిక ప్రజలు వినతిచేశారు. ప్రతి ఏడాదిలానే ఈ ఏడాది సైతం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో యువతకు క్రీడా పోటీలు, షటిల్ టోర్నమెంట్, క్రికెట్ తదితర పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతిభను కనపరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఐద్వా సంఘం ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించి ప్రతిభను కనపరిచిన వారికి బహుమతులు పంపిణీ చేశారు.

వీ క్ష ణం

మహారాజశ్రీ సత్తెనపల్లి సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం. 145/2015
బిట్వీన్ :
మామిళ్ళపల్లి శ్రీనివాసరావు ... వాది
మరియు
1) కొమ్మా శేషయ్య (డైడ్) 2) కొమ్మా వెంకట్రావమ్మ 3) కొమ్మా వెంకట్రావు 4) యడ్లపల్లి రుక్మిణిదేవి 5) కోట రాజమ్మ 6) మామిళ్ళపల్లి అంజలిదేవి 7) కొమ్మా ఏసుబాబు ... ప్రతివాదులు
టు :
4వ ప్రతివాది : యడ్లపల్లి రుక్మిణిదేవి, భర్త : గంగాధరరావు, టీచర్, కేరాఫ్ : గుర్రం తిరుపాల్, ఒంగోలు గ్రామం, మర్రిపూడి మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా.
పై నెంబరుగల దావాలో వాది మీలో 4వ ప్రతివాది అయిన మీకు ఎన్ని పర్యాయములు దావా సమన్లు పంపిననూ మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. పై దావాలో మీ హాజరు నిమిత్తం ది. 28-02-2023న వాయిదా అయివున్నది. వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ న్యాయవాది ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. అట్లు హాజరు కాని యెడల మీ పరోక్షమున దావాను విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.
(కోర్టువారి అనుమతితో)
వాయిదా: 28-02-2023
సత్తెనపల్లి
తేది:21-01-2023
జి.మార్కురావు,
యం.వి.చలపతిరావు,
వాది తరపు న్యాయవాదులు, సత్తెనపల్లి.
సెల్: 9397689096, 9246465566

పలుచోట్ల 'రాష్ట్రానికి ఇదేమి ఖర్మ'

ప్రజాశక్తి-కావలి : స్థానిక బాలకృష్ణరెడ్డి నగర్‌లో శనివారం టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బనాయుడు ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తెలుగు దేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిఇంటికి వెళ్లి కరపత్రాలను పంచే క్రమంలో అక్కడ నివాసం ఉంటున్న వారితో మాట్లాడి, వారి అవస్థలను విన్నారు. జగన్ ప్రభుత్వానికి పరాకాష్టగా ఈ రోడ్లు ఉన్నాయని, వైసిపి అధికారంలోకి వచ్చాక పెరిగిన నిత్యావసర ధరలు, గ్యాస్, కరెంట్ బిల్లులు, ఇంటి పన్నులు అన్నింటిపై చర్చించి, టిడిపి ప్రభుత్వంలో ప్రజలు ఎలా ఉన్నారో ఇప్పుడు ఎన్ని చిత్రహింసలు భరిస్తున్నారో అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టిడిపి నేతలు మన్నవ రవిచంద్ర, పోతుగంటి అలేఖ్య, ఏగురి చంద్రశేఖర్, కుందుర్తి కిరణ్ కుమార్, మండవ వెంకట్రావు, కావేటి చిన్న కోటయ్య, కమ్మిశెట్టి రమణయ్య, ఇగుటూరు మాల్యాద్రి, మంచాల ప్రసాద్, పోతుగంటి శ్రీకాంత్, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు : టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని మండలంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిటిసి రాజేంద్ర, చెక్క మదన్ మోహన్‌రావు, నాశన ప్రసాద్, చెముకుల చైతన్య కృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

In the Court of the 1st Addl. Senior Civil Judge : Nellore
I.A.No. 428 / 2022
O.S.No. 266 / 2017
Molakalapalli Venkata Subba Rao - Petitioner/Plaintiff
Vs
1. **Devarala Nagarathnam**
2. **Pelluru Saraswathi** - Respondents/Defendants
Notice
To,
R2. **Pelluru Saraswathi, W/o Prabhakara Rao,** D.No.25-1/1255, 6th Street, Nethaji Nagar, Podalakur Road, Nellore.
పై నెంబరున పిటిషనరు/వాది O.S.No. 266 / 2017 దావాలో తే24-06-2022 దిన కోర్టు వారు 2వ ప్రతివాదిపై పరిహారము అబేట్‌మెంట్ చేసినందున, సదరు అబేట్‌మెంట్ ఆర్డర్‌ని రద్దు చేయమని కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం తే**30-01-2023**దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
వి. జయరామారావు, బి.ఎ., బి.ఎల్.,
డి.ఎస్.వి. రామకృష్ణ కుమార్, బి.కాం., బి.ఎల్.,
పిటిషనరు / వాది తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

మహారాజశ్రీ శ్రీకాకుళం ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
O.S. No. 37/2022
Between:
PULAGAM NARAYANA REDDY ...Plaintiff
and
1) POLU VENKATESWARULU
2) BHEEMATHATI MOZES (MOSES) ...Defendants
To,
D_2: **Bheemathati Mozes (Moses),** S/o. Venkata Ramanayya, Co-operative Register, Divisional Co-operative Office, R.R. Street, Kanaka Mahal Center, Nellore, S.P.S.R. Nellore District
పై నెంబరు గల దావాలో వాది తనకు రావలసిన దావా సొమ్ము దరిమిలా వడ్డీ, కోర్టు ఖర్చులతో సహా 1వ ప్రతివాది నుండి మరియు మీ నుండి రాబట్టే నిమిత్తం దావా దాఖలు చేసియుండగా, సదరు దావాలో మీరు కోర్టుకు హాజరు కావలసియుండగా, మీరు నోటీసులు అందుకొనక కాలయాపన చేసియున్నందున ఈ ప్రకటన ద్వారా శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం తెలియజేయుచున్నాము. పై దావాలో మీకు ఎటువంటి అభ్యంతరములున్న యెడల మీరు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ **ది. 06-02-2023 న ఉదయం గం. 10-30 ని॥లకు** పైన తెలిపిన కోర్టువారి ఎదుట మీరు హాజరు అయ్యి మీ యొక్క వాదనను తెలియజేయవలసిందిగా కోరడమైనది. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
వాయిదా తేది: 06-02-2023
బగాది గోవిందరాజు, వాది తరపు అడ్వకేట్
లక్ష్మీనగర్ వీధి, శ్రీదేవి సినిమా హాల్ దగ్గర, ఆముదాలవలస, శ్రీకాకుళం జిల్లా.
శ్రీకాకుళం
ది. 20-1-2023

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NELLORE
(Application for reference of a Dispute)
Dispute.No. 225 of 2021
M/s. Vajrankura Chit Funds Pvt.Ltd., Nellore, rep by its Legal Officer **Md. Gouse Mohiuddin** being authorized person. ... Disputant.
Versus
1. Syed Aswad Hussainy and 4 Others ... Opponents
Notice
To,
Opp-1. **Syed. Aswad Hussainy,** S/o **Noorulla Hussainy,** Occ: Business. R/o D.No. 20-8-223, Mechliance Road, Big Bazar, Nellore City-524001, Nellore Dist.
Opp-2. **Chalumuri Srinivasulu,** S/o **Kanchaiah,** Occ: Junior Plant Attendent Chemical, Narla Tata Rao Thermal Power Station, Ibrahimpatnam, R/o. D.No. G-392, B-Colony, Ibrahimpatnam, Konda palli Mandal, Krishna Dist.
Opp-3. **Barla Gopal,** S/o **Satya Narayana,** Occ: Live Stock Asst. Veternary Dispensary, Muppala Village, Chandarlapadu Mandal. R/o. D.No. 16B-14-84, Thammavari Street, Near:- Vinayaka Temple, Tangellamudi - 534005, Eluru, west Godavari Dist. Nagulagunta, Srikalahasthi - 517644, Chittoor Dist.
Opp-4. **Md. Manzoor Ahamed,** S/o **Dasthagiri Ahamed,** Occ: Business, R/o. D.No. 22-55, Kummari Street, Fish Market, Big Bazar Dycus Road, Nellore City, Nellore Dist.
Opp-5. **Md. Shafee Ahamed,** S/o **Vahebjan,** Occ: Deputy Director, District Industries Center, Chittoor. R/o D.No. 2, Mulapeta, Dargamitta, Nellore City-524002, Nellore Dist.
పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నా రు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే27-01-2023 దికి** వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
జి.వి.ఎల్.నాగమణి, బి.ఎ., బి.ఎల్.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NELLORE
(Application for reference of a Dispute)
Dispute.No. 65 of 2022
M/s. Vajrankura Chit Funds Pvt.Ltd., Kavali Branch, rep by its Legal Officer **Md. Gouse Mohiuddin** being authorized person. ... Disputant
Versus
1. Panta Siva Kumar Reddy and Others ... Opponents
Notice
To,
Opp-1. **Panta Siva Kumar Reddy,** S/o **Sudhakar Reddy**, Office at Sai Sri Elite Lay Out Behind Satyamji Simhapuri City Lay Out, C/o D.R. Realty, Fortune Hights, Opp: Desamma Temple, Dhanalakshmi Puram Nellore City, Nellore District.
Opp-2. **Jorepalli Venkata Chalapathi Rao,** S/o **J.V. Narasimha Rao**, Occ: Jr. Lecturer, S.K.R. Govt. Junior College, Gudur, R/o. D.No. 1/459-2, Malavya Nagar, Near :- St. Mary School, Gudur Post & Mandal, Nellore Dist-524101.
Opp-5. **Narahari Prabhakara Rao,** S/o **N. Prakasha Rao**, Occ: Multi Tasking Staff - Emp. Id.No.10108966. Railway R.M.S. R/o D.No. 47-1-218, thurupu kammapalem, Ramulori Mandapam Vadda, Ongole, Prakasham Dist-523001.
Opp-6. **Marupuru Yamini Pradeep,** S/o **M. Ratnam,** Occ: Business. R/o D.No. 5/464, Usman Saheb Peta, Nellore City, Nellore Dist-524002.
పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నా రు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే27-01-2023 దికి** వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
జి.వి.ఎల్.నాగమణి, బి.ఎ., బి.ఎల్.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NELLORE
(Application for reference of a Dispute)
Dispute.No. 27 of 2021
M/s. Vajrankura Chit Funds Pvt.Ltd., Nellore-2, rep by its Legal Officer **Md. Gouse Mohiuddin** being authorized person. ... Disputant.
Versus
1. Mandava Narasimha Rao and Others ... Opponents
Notice
To,
Opp-1. **Mandava Narasimha Rao,** S/o **Mala Kondaiah,** Occ: Business, R/o 20-6-123, Virat Nagar, Mecleance Road, Nellore-1, SPSR Nellore Dt.
Opp-2. **Chinthapattla Naresh,** S/o **Pullama Naidu,** Occ: Business, R/o 20-6-123, Virat Nagar, Mecleance Road, Nellore-1, SPSR Nellore Dt.
Opp-3. **Mandava Mahendra,** S/o **Raja Rao,** Occ: Business, R/o 1-133, Thirou Street Thrpu yerraballi Village, Konda puram Mandal, SPSR Nellore Dt.
Opp-4. **Chinthapattla Sandhya,** W/o **Naresh,** Occ: Business, R/o 20-6-123, Virat Nagar, Mecleance Road, Nellore-1, SPSR Nellore Dt.
Opp-5. **Munagala Ramesh,** S/o **Chenchu Naidu,** Occ: Business, R/o 20-1-2461, Near VBS Kalyanamandapam, Virat Nagar, Nellore, SPSR Nellore Dt.
పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నా రు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే27-01-2023 దికి** వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
సయ్యద్ సిరాజుద్దీన్, బి.ఎస్‌సి., బి.ఎల్.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, కావలి.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NELLORE
(Application for reference of a Dispute)
Dispute.No. 141 of 2020
M/s. Vajrankura Chit Funds Pvt.Ltd., Nellore-1, rep by its Legal Officer **Md. Gouse Mohiuddin** being authorized person. ... Disputant.
Versus
1. Shaik Masthan Basha and Others ... Opponents
Notice
To,
Opp-1. **Shaik Masthan Basha,** S/o Late **Chand Basha,** Occ: Business, R/o D.No. 22/8301, Dycus Road, Big Bazar, Nellore City, Nellore Dist.
Opp-2. **Padidapu Suneel Kumar,** S/o **Brahmaiah,** Occ: Senior Asst. P.H.C. Chakalikonda, Nellore Dist. R/o. D.No. 20-1248-2, Kotamitta, Nellore City, Nellore Dist.
Opp-3. **Boggavarapu Padma Narayana,** S/o **Venkata Narayana,** Occ: Customer Asst. State Bank of India, Vedayapalem, R/o Masapeta, Kondayapalem Village, Udayagiri Mandal, Nellore Dist.
పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నా రు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే27-01-2023 దికి** వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
అరిగెల నాగేంద్రసాయి, బి.ఎ., బి.ఎల్.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NELLORE
(Application for reference of a Dispute)
Dispute.No. 166 of 2021
M/s. Vajrankura Chit Funds Pvt.Ltd., Nellore-2, rep by its Legal Officer **Md. Gouse Mohiuddin** being authorized person. ... Disputant.
Versus
1. Shaik Riyaz Basha and Others ... Opponents
Notice
To,
Opp-1. **Shaik Riyaz Basha,** S/o **Chand Basha,** Occ: Business, R/o 22-327-1, Kundala Darga Street, Dycus Road, Kummari Street, Nellore City, SPSR Nellore Dt.
Opp-2. **Shaik Subhani,** S/o **Mastan Vali,** Occ: Sub- Inspector of Police, III town P.S. Nellore City, R/o Flot No. 401, Chamundeswari, Enclave, Santhi Nagar, Nellore City, SPSR Nellore Dt.
Opp-4. **Shaik Shameer,** S/o **Gaffor Saheb,** Occ: Head Constable III town Police P.S. Nellore City, SPSR Nellore Dt. R/o D.No: 25-3-315, 5th Street Lakeview Colony, Nellore City, SPSR Nellore Dt.
Opp-5. **Shaik Fajal Ahmed,** S/o **Naseer Ahmad,** Occ: Business. R/o. D.No. 21-4-115, Janda Street, Nellore City, Nellore Dist.
Opp-6. **Shaik Khadeer Babu,** S/o **Sk. Masthan Basha,** Occ: Business, R/o D.No. 22/8301, Dycus Road, Big Bazar, Nellore City, Nellore Dist.
పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నా రు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే27-01-2023 దికి** వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
సయ్యద్ సిరాజుద్దీన్, బి.ఎస్‌సి., బి.ఎల్.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, కావలి.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NELLORE
(Application for reference of a Dispute)
Dispute.No. 167 of 2021
M/s. Vajrankura Chit Funds Pvt.Ltd., Nellore-1, rep by its Legal Officer **Md. Gouse Mohiuddin** being authorized person. ... Disputant.
Versus
1. Shaik Khadeer Babu and Others ... Opponents
Notice
To,
Opp-1. **Shaik Khadeer Babu,** S/o **Sk. Masthan Basha,** Occ: Business, R/o D.No. 22/8301, Dycus Road, Big Bazar, Nellore City, Nellore Dist.
Opp-2. **Shaik Subhani,** S/o **Mastanvali,** Occ: Sub- Inspector of Police, III Town, R/o Flat No. 401, Chamundeswari, Enclaves, Santhi Nagar Main Road, Nellore City, SPSR Nellore Dt.
Opp-4. **Shaik Shameer,** S/o **Gaffor Saheb,** Occ: Head Constable III Town Police Station, Nellore, H.C.No: 1799, R/o D.No.25-3-315, 5th Street Lakeview Colony, A.K. Nagar, Nellore City, SPSR Nellore Dt.
Opp-5. **Padidapu Suneel Kumar,** S/o **Brahmaiah,** Occ: Senior Asst. P.H.C. Chakalikonda, Nellore Dist. R/o. D.No. 20-1248-2,Kotamitta Road, Manumasidhi Nagar, Nellore City, Nellore Dist.
Opp-6. **Shaik Masthan Basha,** S/o Late **Chand Basha,** Occ: Business, R/o D.No. 22/8301, Dycus Road, Big Bazar, Nellore City, Nellore Dist.
పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే27-01-2023 దికి** వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
అరిగెల నాగేంద్రసాయి, బి.ఎ., బి.ఎల్.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.